


# మనం

## మెదక్ | సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం |17 |ఏప్రిల్ | 2026 | పేజీలు 5 | www.manamepaper.com




### ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలందరూ

# భాగస్వామ్యం కావాలి

**టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి**

**అర్హులైన ప్రతి లబ్ధిదారుకు సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు**

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం కంది మండలంలోని రైతు వేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్‌బుక్కులు, సన్నబియ్యం పంపిణీ, వైద్య సేవలు తదితర పథకాల లబ్ధిదారుల వివరాలను ప్రజలకు తెలియజేశారు.




సంగారెడ్డి, ఏప్రిల్ 16 మనం న్యూస్ ప్రతినిధి : అలాగే ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ వంటి నూతన పథకాలపై అవగాహన

- మిగతా 2లో..



### ప్రభుత్వ కాలేజీలో

# ఫీజు ₹ వసూలు

**ఇదేంటని ప్రశ్నిస్తే ప్రిన్సిపాల్ దౌర్జన్యం**

**మీ సంగతి చూస్తాను అంటూ విద్యార్థులకు బెదిరింపులు**

**ప్రభుత్వ కాలేజీలో డబ్బులు వసూలు ఎలా చేస్తారు అంటూ విద్యార్థుల ఆగ్రహం**

హుస్నాబాద్ ఏప్రిల్ 16 మనం న్యూస్ : హుస్నాబాద్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు ఈరోజు రోడ్డుపై బైఠాయించారు రోడ్డు దిగ్బంధనం చేశారు వివరాల్లోకి వెళితే పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ట్యూషన్ ఫీజు పేరుతో 500 రూపాయలు వసూలు చేస్తున్నాడని దానికి రసీదు ఇవ్వడం లేదని దానికి నిరసనగా

- మిగతా 2లో..

### తాగునీటి సమస్యలపై

## జగ్గారెడ్డి నిర్మల సమీక్ష

**సింగూర్ డ్యాం నుండి నేరుగా ఇంటింటికి మాజీ రా నీళ్ళు అందేలా చర్యలు**

**135 కోట్లు ఖర్చు అవుతుందని ప్రతిపాదనలు సిద్ధం చేసిన అధికారులు**

**50 ఏండ్ల వరకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు**

2

### ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలను

# ఉపసంహరించుకోవాలి

### ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు



జహీరాబాద్ ఏప్రిల్ 16 మనం న్యూస్: పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును దేశ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకోవాలని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు డిమాండు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మీద బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలు అవివేకమని ఆయన ఘాటుగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్, భారత్ విభజనతో పోల్చడం దుర్మార్గమని ఆయన తమ

- మిగతా 2లో..



### నిషేధిత ప్రాంతాల్లో బీడి, సిగరెట్లు తాగడంవల్లే అగ్ని ప్రమాదాలు

**జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అపార్ట్‌మెంట్ వాసులకు అవగాహన**

2

# తాగునీటి సమస్యలపై జగ్గారెడ్డి నిర్మల సమీక్ష



సంగారెడ్డి ఏప్రిల్ 16 మనం న్యూస్ ప్రతినిధి.. సదాశివపేట పట్టణ ప్రజల త్రాగునీటి సమస్యలపై బుధవారం నాడు సదాశివపేట పట్టణంలోని టీపీసీసీ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మున్సిపల్ అధికారులు మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సదాశివపేట పట్టణంలోని ప్రతి ఇంటింటికి రోజుకు గంటనాలతో పాటు మంచినీళ్లు సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు సింగూరు డ్యామ్ నుండి నేరుగా ఇంటింటికి మాజీరా నీళ్లు అందేలా ఇంతకు వెల్, ఫిల్టర్ బెడ్, ట్యాంకులు, కొత్త పైపుల నిర్మాణం చేయాలని సూచించారు. సదాశివపేటకు ప్రతిరోజు గంటన్నర నీళ్లు ఇవ్వాలంటే 135 కోట్లు ఖర్చు అవుతుందని దానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు జగ్గారెడ్డికి సూచించారు. 60 వేల జనాభాకు ప్రతిరోజు ఇరవై ఒక్క లక్షల గ్యాలన్ల మంచినీళ్ల అవసరం కాగా కొత్తగా నిర్మించే వాటర్ స్కీమ్లో 52 లక్షల గ్యాలరీ నీళ్ల అందుబాటులో ఉంటాయని అధికారు లు తెలిపారు. 50 సంవత్సరాల వరకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముం దుచూపుతో ఈ స్కీము ఉండాలని జగ్గారెడ్డి అధికారులకు సూచించారు ఈ నెల 17వ తేదీన వాటర్ ప్రాజెక్ట్ సంబంధించి మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకొని త్రాగునీటి సమస్యపై చర్చించాలని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల కౌన్సిలర్ల అభిప్రాయాలు వారి వార్డుల్లో సమస్యలను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రాజెక్టు విలువ 135 కోట్ల అంచనా వేసినప్పటికీ ప్రజాభిప్రాయం ఆధారంగా విలువ పెరిగిన ఇబ్బంది లేదని జగ్గారెడ్డి అధికారులకు సూచించారు ఎన్నికల లో ఇచ్చిన వాగ్దానాల మేరకే అత్యవసరమైనం దున ముందుగా త్రాగునీటి సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నిస్తు న్నామని అన్నారు ఆ తర్వాత పేదలకు ప్లాట్లు వార్డులకు సంబంధించి ఎనిమిది కోట్ల చొప్పున అభివృద్ధి పనుల్లో గురించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుందా మని జగ్గారెడ్డి అన్న వాటర్ స్కీంకు ఆమోదం రాగానే టెండర్లు పిలిచి రెండేళ్లలో పనిలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

# ప్రభుత్వ కాలేజీలో ఫీజు వసూలు

## ఇదేంటని ప్రశ్నిస్తే ప్రిన్సిపాల్ దౌర్జన్యం

మొదటి పేజీ తరువాయి

డిగ్రీ కాలేజ్ విద్యార్థులు నిరసన కార్యక్రమం రోడ్డుపై బైఠాయించి వాహనాల రాకపోకను బంద్ చేశారు అయితే ప్రభుత్వం ఎప్పుడు కూడా డబ్బులు వసూలు చేయలేదని కానీ ఈసారి మాత్రమే ప్రిన్సిపల్ అనేక రకాల ఫీజుల పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారని వాటికి సంబంధించిన పత్రాలు అడుగుతే ఇవ్వడంలేదని కనీసం నోటీస్ బోర్డ్ లో కూడా అంటించడం లేదని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం ఈ విషయం గురించి ప్రిన్సిపాల్ ని అడిగితే దౌర్జన్యంగా మీ సంగతి చూస్తానని బెదిరిస్తున్నారని విద్యార్థులు ఆవేదన ఆవేదన వ్యక్తం చేశారు హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏం జరుగుతుంది? డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నట్టు? ప్రభుత్వానికి తెలిసే జరుగుతుందా లేక తెలియక జరుగుతుందా పై అధికారులు దృష్టి సారించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ఫీజుల బాగోతాన్ని విచారణ జరిపించి పిల్లలకు న్యాయం చేసి హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

## ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలను

# ఉపసంహరించుకోవాలి

మొదటి పేజీ తరువాయి

అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగానికి లోబడి దేశ అత్యున్నత పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితం, దశాబ్దాల పోరాటం మూలంగా తెలంగాణ సాక్షాత్కరించిందని ఆయన చెప్పారు. మిడిమిడి జ్ఞానం, అవగాహనా లేమితో బీజేపీ ఎంపీలు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మీద అవాకులు, చెవాకులు పేలుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఉద్దేశ పూర్వకంగా బీజేపీ తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ మీద దాడి చేస్తున్నదని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రజల ఓట్లతో ఎంపీలుగా ఎన్నికైన 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు తేజస్వీ సూర్య వ్యాఖ్యలను ఖండించాలని ఆయన కోరారు. పార్లమెంటులో తెలంగాణ విభజన విషయంలో చేసిన వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ, బీజేపీ పార్టీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండు చేశారు.

# ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

మొదటి పేజీ తరువాయి

కల్పించారు. కొందరు లబ్ధిదారులు తమ కు అందిన ప్రయోజనాలను వెల్లడిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా, టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చివరి కుటుంబానికి చేరేలా అవగాహన కల్పిస్తున్నా మన్నారు. రైతులకు రైతు భరోసాతో పాటు వ్యవసాయ యంత్రాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు పోషకాహారం అందిస్తున్నామ న్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, మార్చి 6 నుంచి ప్రభుత్వం 99 రోజుల యాక్షన్ ప్లాన్ కింద ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదన్నారు. ఇప్పటికే శానిటేషన్, ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించామని, ఏప్రిల్ 2న గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ వారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా మని, ప్రతి గ్రామంలో పోలీస్ శాఖతో కలిసి రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సర్పంచుల కు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చూడటం సర్పంచుల బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లాలో సివిల్ సప్లై స్ ద్వారా మూడు నెలల రేషన్ పంపిణీ జరుగుతోందని, ఇప్పటికే 80 శాతం ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాబోయే రబీ సీజన్లో కొనుగోలు కేంద్రాలను పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, అందుకు సర్పంచులు, ఎస్ హెచ్ జి మహిళలు సహకరించాలని కోరారు. ఈజీఎస్ కింద చేపట్టిన పాఠశాలల్లో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్, గ్రామపంచాయతీ, అంగన్వాడి కొత్త భవనాల పనులు వచ్చే రెండు నెలల్లో పూర్తి చేసేలా ఆయా సర్పంచులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐసి జిఎం తుల్జా నాయక్ , ఎంపీడీవో శ్రీనివాస్ , తహసిల్దార్ రవికుమార్ ,ఎంపీఓ మహేందర్ రెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులు, మండల సమాఖ్య ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నిరసన

### ఈ మేరకు అదనపు కలెక్టర్కు వినతి

సంగారెడ్డి ఏప్రిల్ 16 మనం న్యూస్ ప్రతినిధి.. నేడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం టి జి, జేఏసీ ఆధ్వర్యంలో విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఎండి జాబితాల్లి ఆధ్వర్యంలో బుధవారం నాడు ప్రధాన కలెక్టర్ మాధురికి కలిసి వినతి పత్రం సమర్పించి ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి జి ఈ జేఏసీ సెక్రటరీ వైద్యనాథ్, కో చైర్మన్ గంగాధర్, సంగారెడ్డి జిల్లా టిఎన్జిఓస్ కార్యదర్శి వెల్ఫేర్ రవి . అసోసియేట్ అధ్యక్షులు వెంకటరెడ్డి కోశాధికారి శ్రీనివాస్ గచ్చే డు ఉద్యోగ సంఘం నాయకులు సంతోష్ కుమార్ పర్వతాలు రాజిరెడ్డి కిరణ్ కుమార్ బలరాం పుష్పలత ప్రమోద్ షఫీ యాదవ్ రెడ్డి షరీఫ్ రెవిన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నిషేధిత ప్రాంతాల్లో బీడి, సిగరెట్లు తాగడంవల్లే అగ్ని ప్రమాదాలు

జహీరాబాద్ ఏప్రిల్ 16 మనం న్యూస్: నిషేధిత ప్రాంతాల్లో బీడీ, సిగరెట్లు తాగడం వల్లే అగ్ని ప్రమాదాలు సంభవించే ఆస్కారం అధికంగా ఉ ంటుందని జహీరాబాద్ ప్రాంత స్టేషను ఫైర్ ఆఫీసర్ పి గోపాల్ అన్నారు. ప్రధానంగా భద్రత పట్ల అశ్రద్ధ నిర్లక్ష్యం వలన కూడా అగ్ని ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణమని ఆయన చెప్పారు. గురువారంనాడు జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని జహీరాబాద్ పట్టణంలోని దత్తగిరి కాలనీ సాయి నివాస్ అపార్టు మెంట్స్ సెల్లారు లో అగ్ని ప్రమాదాల నివారణపై ఆ అపార్టు మెంట్ నివాసులకు అవగాహన కల్పించిననంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ఆయన ప్రసంగించారు. ఈ సమావేశానికి స్థానిక లీడింగ్ ఫైర్మెన్ (ఎల్ ఎఫ్) శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, ఈ సమావేశంలో జహీరాబాద్ ప్రాంత లీడింగ్ ఫైర్ మెన్ (ఎల్ఎఫ్) బి శ్రీనివాస్, ఫైర్ మెన్లు (ఎఫ్ఎం) కె సలీం, ఎం సిద్ధయ్య, వెంకట్ రామ్ రెడ్డి, బి విశాల్ కుమార్, పి




పవన్ కుమార్, డీఓపి జి రాజేందర్, బి మల్లారెడ్డిలు పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా జహీరాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి గోపాల్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణ కోసం సురక్షితమైన పాఠశాల, ఆసుపత్రి, అగ్ని భద్రతపై అవగాహన కలిగిన సమాజం అవసరమని చెప్పారు. అందం నీవందల నలభై నాలుగు ఏప్రిల్ 14వ తేదీన ముంబై విక్టోరియార్డులో ఒక నౌకకు అగ్నిప్రమాదం సంభవించి విధి నిర్వహణలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అగ్నిమా పక దళ వారోత్సవాలు నిర్వహించబడు తున్నాయని ఆయన తెలిపారు కర్తవ్యం నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపకదళ సిబ్బందికి జోహార్లు అర్పించడం, వారి ఆత్మ శాంతికి ప్రార్థించడం, అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి ప్రచారం చేస్తూ, ప్రజలను చైతన్యవంతులను చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని ఆయన వివరించారు. గత మూడు రోజులుగా జహీరాబాద్ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ద్రవీకృత పెట్రోలియం వాయు గ్యాస్ (లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ ఎల్పీజీ) వినియోగంలో పాటించా ల్సిన భద్రత అంశాలు, విద్యుత్తు భద్రతకు తీసుకోవల సిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. నిర్లక్ష్య ధూమపానం వల్ల జరిగే ప్రమాదాలు, అగ్ని ప్రమాదాల నివారణ చర్యల వంటి తదితర అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. అలాగే, అగ్ని ప్రమాద సమయంలో తీసుకోవలసిన చర్యలు, అగ్నిమాపక యంత్ర (ఫైర్ ఎక్స్ టింగ్విషర్) వినియోగం, ఎల్పీజీ సంబంధిత ప్రమాదాల నియంత్రణపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. జహీరాబాద్ అగ్నిమాపక కేంద్రం హోంగార్డులు అశోక్, బి రామకృష్ణ, స్థానిక ప్రము-ఖులు, తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక పథకాలకు ప్రభుత్వం శ్రీకారం

త్వరలోనే ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం

రైతులకు ఆయిల్ ఫామ్ పంటతో అధిక ప్రయోజనం

పథకాల సద్వినియోగంతో ఆర్థికాభివృద్ధి సాధించాలి

సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ హమీద్



వర్గల్ ఏప్రిల్ 16 మనం న్యూస్:చారిత్రాత్మక పథకాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వాటిని పేదలు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ హమీద్ స్పష్టం చేశారు. గురువారం వర్గల్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం 99 రోజుల కార్యచరణలో భాగంగా నిర్వహించిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచాలని, దానికి తగినట్లుగా ప్రభుత్వం సబ్సిడీ అందజేయడంతో పాటు రూ 350 కోట్లతో నిర్మించిన ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించినట్లు గుర్తు చేశారు. అలాగే రిఫైనరీకి సైతం చర్యలు తీసుకుంటుండగా, మూడేళ్లలో దిగుమతి వచ్చే ఆయిల్ ఫామ్ పంటలో అంతర పంటలు సాగుచేసి ప్రయోజనం పొందవచ్చని అన్నారు. ప్రగతి ప్రణాళికలో 10 అంశాలకు ప్రాధాన్యత ఇస్తుండగా, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు కూడా పరిష్కారం కానున్నట్లు తెలిపారు. అంతేకాకుండా త్వరలోనే ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ బీమాతో ఆర్థికంగా ఆదుకోనుండగా, విద్య, ఆరోగ్యం, వ్యవసాయశీ తదితర రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. వరి పంటతో పాటు రైతులు ఇతర పంటలపై దృష్టి పెట్టాలని, తద్వారా భూసారం కాపాడుకోవచ్చని స్పష్టం చేశారు. వాతావరణ సమతుల్యతలో భాగంగా ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, చెట్ల పెంపకంపై దృష్టి పెట్టాలని, ఎరువులు క్రిమిసంహారక మందుల వినియోగం తగ్గించాలని సూచించారు. రోజురోజుకు పెరిగిపోతున్న డ్రగ్స్, మత్తు పదార్థాల సరఫరాపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, తద్వారా యువత, విద్యార్థులను కాపాడుకోవచ్చని చెప్పారు. జంట నగరాలకు వంటిమామిడి మార్కెట్ సమీపంలో ఉన్నందున రైతులు ఆరుతడి, కూరగాయల పంటల సాగుపై దృష్టి పెట్టాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ విద్యార్థులకు అందుబాటులోకి తేనుండగా, ప్రాథమిక స్థాయిలో అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరీ చేస్తుండగా, త్వరలోనే మరికొన్ని నూతన పథకాలు ప్రారంభించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పవన్ కుమార్, ఎంపీడీవో దామోదర్ రెడ్డి, తాసిల్దార్ రఘువీరారెడ్డి, గౌరారంఎస్సై కరుణాకర్ రెడ్డి లతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న

ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి

గజ్వేల్ ఏప్రిల్ 16 మనం న్యూస్ : అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని గజ్వేల్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అగ్ని మాపకు వారోత్సవాల్లో భాగంగా గురువారం నాడు స్థానిక పీవీ నరసింహారావు బ్లడ్ బ్యాంకులో తమ సిబ్బందితో కలిసి రక్తదానాన్ని చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం ఆకలి తీరుస్తుంది విద్యాదానం జీవితాన్నిస్తుంది కానీ ఒక రక్తదానం మాత్రం నిండు ప్రాణాలు నిలబెడుతుందని ఆయన అన్నారు. దానం చేసిన ప్రతి రక్తం చుక్క ఎవరిదో ఒక ప్రాణాన్ని నిలబెడుతుంది, ఎంతో టెక్నాలజీ అభివృద్ధి చెందిన రక్తాన్ని మాత్రం తయారు చేయడం వీలు కాదని దానం మాత్రమే చేయగలుగుతాం అన్నారు. ముఖ్యంగా యువకులు రక్తదానానికి ముందు వరుసలో ఉండాలని వారు ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని యువకులకు పిలుపునిచ్చారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని, 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వయసుగల వారు ఎవరైనా సరే రక్త దానం చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఫైర్ స్టేషన్ సిబ్బంది అనిల్ కుమార్, శివకుమార్, ప్రభాకర్ గౌడ్, సతీష్ కుమార్ రెడ్డి, జనార్దన్, నాగభూషణం, స్వామి, వెంకటేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ను కలిసిన వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్



నంగునూరు ఏప్రిల్ 16 మనం న్యూస్:- సిద్దిపేట జిల్లా నంగునూరు మండల తహసీల్దార్ ప్రవీణ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాధుల పవన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.వైస్ చైర్మన్ గా నియమితులైన తర్వాత తొలిసారిగా భేటీ అయ్యారు.మండల రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఇరువురి మధ్య చర్చ జరిగింది.

# సదాశివపేటలో గుండె వ్యాధులపై ప్రత్యేక కన్సల్టేషన్ సేవలు

మెడికవర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ వైద్యుల ప్రత్యేక చొరువ

ప్రతి గురువారం విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అందుబాటులో వైద్యం

వినియోగించు కొనాలని ప్రజలకు పిలుపు



మనం న్యూస్,సదాశివపేట ఏప్రిల్16 : గుండె సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించి సరైన చికిత్స అందించేందుకు మెడికవర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ హైదరాబాద్ యూనిట్‌కు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ సదాశివపేటలో ప్రత్యేక కన్సల్టేషన్ సేవలు అందించనున్నారు. ఈ కార్యక్రమం ప్రతి గురువారం ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, సదాశివపేటలో నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డా. దయా వాస్వని పాల్గొని గుండె సంబంధిత సమస్యలపై ప్రత్యేక కన్సల్టేషన్ సేవలు అందించనున్నారు అని వారు పేర్కొన్నారు. గురువారం గుండె సంబంధిత సేవలు అందించిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డా. దయా వాస్నవి రోగులకు పలు సూచనలు చేశారు. మెట్లు ఎక్కినప్పుడు ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, నడిచేటప్పుడు ఛాతిలో నొప్పి, భుజం నుండి చేతుల వరకు నొప్పి వ్యాపించడం, బీపీ మరియు షుగర్ ఉన్నవారిలో గుండె సమస్యలు, అధిక కొలెస్ట్రాల్, గుండె దడ, ఊబకాయం, కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉన్నవారు ఈ కన్సల్టేషన్ సేవలను వినియోగించుకోవచ్చు అన్నారు. గుండె జబ్బులను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. సరైన ఆహారం, వ్యాయామం, ఒత్తిడి నియంత్రణ మరియు సమయానికి వైద్యులను సంప్రదించడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని జాగ్రత్తలు ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.

# జాబ్ మేళాకు అపూర్వ స్పందన

35 మందికి ఉద్యోగావకాశాలు



సంగారెడ్డి, ఏప్రిల్16 మనం న్యూస్ ప్రతినిధి : తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో నిర్వహించిన జాబ్ మేళాకు నిరుద్యోగ యువత నుంచి అపూర్వ స్పందన లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపారు. కళాశాల టీ.ఎస్.కే.సి., టాస్క్ మరియు ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో, కోవలెంట్ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఈ జాబ్ మేళా నిర్వహించబడిందని తెలిపారు. ఈకార్యక్రమానికి 80 మందికి పైగా నిరుద్యోగ యువత హాజరుకాగా, అందులో 35 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపల్ వెల్లడించారు. విద్యార్థులకు విద్యతో పాటు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో వివిధ సంస్థల సహకారంతో ఇటువంటి జాబ్ మేళాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కళాశాల విద్యార్థులతో పాటు ఇతర నిరుద్యోగులకు కూడా అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ సంస్థల సహకారంతో ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు జాబ్ మేళాలను కొనసాగిస్తామని ఆమె చెప్పారు. తెలంగాణలో ప్రముఖ విద్యాసంస్థలలో తారా ప్రభుత్వ కళాశాల ఒకటిగా నిలుస్తూ, విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ వినోద్, టి.ఎస్.కే.సి కన్వీనర్ డాక్టర్ సుచిత్ర సింగ్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వాణి, టాస్క్ అధికారులు శ్రీనివాస్, మానస్, కోవలెంట్ లాబొరేటరీస్ ప్రతినిధులు మహేష్ రెడ్డి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీపీ కార్యాలయంలో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన

## ట్రాఫిక్ పోలీస్ ఆర్టీవో ఆధ్వర్యంలో డ్రైవర్లకు సంయుక్త అవగాహన



హుస్నాబాద్ ఏప్రిల్ 16 మనం న్యూస్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో డ్రైవర్లకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా, డ్రైవర్లకు ముందుగా పరీక్షలు నిర్వహించి వారి కంటి చూపును పరిశీలించారు. సురక్షితంగా వాహనాలు నడపడం కోసం అవసరమైన వారికి కంటి అద్దాలను ఏసీపీ సదానందం చేతుల మీదుగా పంపిణీ చేశారు. అంతేకాకుండా ఆటో డ్రైవర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు అందరూ డ్రెస్ కోడ్ ధరించాలని ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా ఇలాంటి కార్యక్రమాలను ప్రతిరోజు నిర్వహిస్తామని ప్రజలందరూ సహకరించాలని డ్రైవర్ల అందరికీ ట్రాఫిక్ నియమాలపై అవగాహన ఉండాలని తెలియజేశారు అంతేకాకుండా అధికారులు మాట్లాడుతూ, డ్రైవర్లు మంచి చూపుతో వాహనాలు నడపడం రోడ్డు భద్రతకు ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రయాణికుల ప్రాణ భద్రత దృష్ట్యా ప్రతి డ్రైవర్ తన ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. భద్రకాళి ఐ కేర్ ఆప్టికల్స్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా హుస్నాబాద్ ఏసిపి ఆధ్వర్యంలో కంటి అద్దాలు పంపించడం జరిగింది ఈ సందర్భంగా భద్రకాళి ఐ కేర్ ఆప్టికల్స్ యాజమాన్యాన్ని ఏసీబీ సదానందం అభినందించడం జరిగింది ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ఎస్సై , లక్ష్మారెడ్డి ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. ట్రాఫిక్ ఎస్సై సిబ్బంది ఆర్టీవో యోగేశ్వర్ జాదవ్ రవీంద్ర మరియు ఆర్టీవో అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు




# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి

## డిపిఓ రవీందర్

నంగునూరు ఏప్రిల్ 16 మనం న్యూస్ :- సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని డిపిఓ రవీందర్ పేర్కొన్నారు. గురువారం రోజు నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ మహబూబ్ అలీ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అలాగే రాబోయే రోజుల్లో అమలు చేయనున్న పథకాలను ఎంపిడిఓ మహబూబ్ అలీ వివరించారు. అంతకు ముందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశంలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ని ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి , డిపిఓ రవీందర్, ఎంపిడిఓ మహబూబ్ అలీ సందర్శించారు. అనంతరం కార్యక్రమ ప్రారంభంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా డిపిఓ డీపీవో రవీందర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి గవర్నమెంట్ శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ఎటువంటి పైరవీలు లేకుండా, పారదర్శక పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లోని స్థానిక సమస్యలైన డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, రోడ్లు వంటి మౌలిక వసతులపై వచ్చిన సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి అన్నారు. గ్రామాల్లో నెలకొన్నా సమస్యలను పరిష్కరించే దిశగా గ్రామ పాలకవర్గం, ప్రజలందరూ సహకరించాలని కోరారు. గ్రామీణ స్థాయిలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన తన దృష్టికి తీసుకురావాలని ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. ప్రజా పాలన దిశగా కాంగ్రెస్ పాలన కొనసాగుతోందని అన్నారు. అసలైన లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలన్నదే సిఎం రేవంత్ రెడ్డి ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ ప్రవీణ్ రెడ్డి, ఎంఈఓ దేశిరెడ్డి, ఏపిఎం శ్రీనివాస్, అధికారులు, గ్రామాల సర్పంచులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, పలువురు పాల్గొన్నారు.



# అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు

## మండల ప్రత్యేక అధికారి వసంతకుమారి



చౌటకూర్ ఏప్రిల్ 12 (మనం న్యూస్) : ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యేలా ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి వసంతకుమారి సూచించారు. 99 రోజులు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం ఎంపీడీవో కె.శంకర్ అధ్యక్షతన చౌటకూరు రైతు వేదికలో సర్పంచులు, ఉ ప సర్పంచులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికను తయారు చేసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. పథకాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అర్హులందరికీ అన్ని పథకాలు వర్తింప చేస్తామని పేర్కొన్నారు. త్వరలో అల్పాహారం, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్ వరకు విస్తరణ, దివ్యాంగం విద్యార్థులకు మోటర్ వాహనాలు పంపిణీ, పంటల వైవిధ్యీకరణ, సహజ సేంద్రియ వ్యవసాయం పథకాల గురించి వివరించారు. తమ పంచాయతీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్ది, మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. వివిధ మండల స్థాయి అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నామాల కిష్టయ్య, ఎస్ఐ నల్లా విశ్వజన్, ఎంపీఓ సువర్ణ, ఏవో ప్రవీణ, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ నాగసాయి, ట్రాన్స్ కో ఏఈ సాయి రాఘవ, వెటర్నరీ, ఆయుష్ హాస్పిటల్ డాక్టర్లు, విశాల్, సబిత, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు అమృతవాణి,మోహన్ రెడ్డి, ఐకేపీ సీసీ చంద్రశేఖర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ఐడిఎ బొల్లారం,ఏప్రిల్.16,(మనం న్యూస్) : గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.సి ఐ రవిందర్ తెలిపిన ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బొల్లారం గ్రామం శివారులో ORR బ్రిడ్జ్ క్రింద తేది 16-04-2026 నాటి ఉదయం అందాజా 6:00 గంటల కన్న ముందు గుర్తు తెలియని మగ వ్యక్తి వయసు అందాజా 30 ౹ శీ 35 సం:లు గల వ్యక్తి పీట్స్ వల్ల గాని మరే ఇతర అనారోగ్య వ్యాదుల వలన చనిపోయినట్లు తెలియుచున్నది .అట్టి మృత దేహంను IDA బొల్లారం పోలీస్ వారు ప్రభుత్వ ఆసుపత్రి పటాన్ చేరు కు తీసుకొని పోయి మార్చురీ లో బద్రపరిచినారు .క్రింద చూపబడిన చనిపోయిన వ్యక్తి పోటో కలదు.అట్టి వ్యక్తిని గుర్తు పట్టిన వారు మరియు తనకు సంబందించిన వారు IDA బొల్లారం పి ఎస్ కు రాగలరు .గుర్తు పట్టినవారు ఈ పోను నెంబర్లకు .PS Phone No.8712661841 ,Inspector Phone No.8712656729 లకు ఫోన్ కాల్ చేయాలని సర్కిల్ ఇన్ స్పెక్టర్ రవిందర్ రెడ్డి తెలిపారు.

# బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణా,ఆంధ్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు సహించం



జహిరాబాద్ ఏప్రిల్ 16 మనం న్యూస్: బిజెపి ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణా,ఆంధ్రప్రదేశ్ విభజనపై అనుచిత వ్యాఖ్యలు సహించబోమని రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ వై నరోత్తం అన్నారు. ఆయా రాష్ట్రాల విభజన గురించి బారత, పాకిస్థాన్ విభజనతో పోల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన చెప్పారు. తెలంగాణ ఏర్పాటుపై కర్ణాటక బీజేపీ యంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు దేశ ఐక్యతను దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఎంపీగా ఉండి బాధ్యత మరచి ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టడం సరైంది కాదని ఆయన హితవు పలికారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విభజనను భారత,పాకిస్థాన్ విభజనతో పోల్చడాన్ని తెలంగాణ ప్రాంత వాసులు తీవ్రంగా ఖండించా లని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనేది అన్ని వర్గాల ప్రజల దీర్ఘకాల పోరాట ఫలితమే,రాజ్యాంగ ప్రకారం ప్రజాస్వామ్య బద్ధంగా ఏర్పడిందే తెలంగాణ రాష్ట్రమని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని విద్వేషపూరిత పాకిస్థాన్ విభజనతో పోల్చడం పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్నీ దెబ్బతీసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఆయన డిమాండు చేశారు. ఒక పార్లమెంట్ సభ్యుడిగా ఉండడానికి అనర్హుడని, వెంటనే తన ఎంపీ పదవికి రాజీనామా చేసి తెలంగాణా,ఆంధ్రప్రదేశ్ ప్రజలకు క్షమపణలు చెప్పాలని ఆయన డిమాండు చేశారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం మహిళా శక్తి భవనం ప్రారంభం

ఝరాసంగం, ఏప్రిల్ 16; మనం న్యూస్ : ఝరాసంగం మండలం పరిధిలోని బొప్పన్‌పల్లి గ్రామంలో సీసీ రోడ్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడంతో పాటు మహిళా శక్తి భవనాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ అమృత్, సెక్రటరీ అనిల్ పాటిల్, ఉప సర్పంచ్ రాములు, ఝరాసంగం కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ శంకర్ పాటిల్, సర్పంచులు శివరాజ్, నవీన్ పాటిల్, మాజీ ఎంపీటీసీ మారుతి పటేల్, మాజీ సర్పంచ్‌లు సంగ్రామ్ పటేల్, బాలయ్య, రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ షకీల్, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్ పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, నాయకులు, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై మండల స్థాయి సమావేశం

అనంతగిరి ఏప్రిల్ 16 (మనం న్యూస్ ) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో హరిసింగ్ అధ్యక్షతన మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు,సర్పంచులు,ఉద్యోగులతో సమావేశాన్ని నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ హాజరయ్యారు.అనంతరం మండల స్థాయి అధికారులు శాఖల వారిగా నివేదికలను అందించారు.ప్రభుత్వ పరంగా అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపైన సంబంధిత శాఖల అధికారులు నివేదికలు సమర్పించి వివరాలను వెల్లడించారు.శాఖల వారిగా గ్రామ, మండల స్థాయిలో లబ్ధిదారుల వివరాలను తెలిపారు.రాబోవు రోజుల్లో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందజేస్తామని,తప్పకుండా పేద,బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ పథకాలు అందుతాయని అధికారులు చెప్పారు.శాఖల వారిగా నివేదికలు అందించినపుడు సర్పంచులు గ్రామల వారిగా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పట్ల చూపిస్తున్న శ్రద్ధను ఆయన అభినందిస్తూ ఎకర వరకు రైతు భరోసా ఇవ్వడం తో పాటు మిగతా రైతులందరికీ కూడా రైతు భరోసా కింద అకౌంట్లో డబ్బులు జమ చేయాలని కోరారు. ఎన్నికల హామీలు ప్రకటించిన విధంగా కళ్యాణ్ లక్ష్మి తో పాటు తులం బంగారాన్ని కూడా అందజేయాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల్లో అత్యధికంగా యువత మరణిస్తున్నారని యువతకి ఉపాధి లేక మద్యానికి బానిసై ప్రమాదాలకి గురవుతున్నారని ప్రభుత్వం యువతకు ఉపాధిని కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# సమాచారం ఇవ్వరు! ప్రోటోకాల్ పాటించరు

**ఏకపక్ష నిర్ణయాలతో సర్పంచులకు ఇబ్బందులు**

**ప్రజలచే ఎన్నుకోబడ్డ సర్పంచుల దారి ఎటు**

**ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశంలో ఎంపీడీవో ను నిలదీసిన సర్పంచులు**



మనం న్యూస్ వట్పల్లి ఏప్రిల్ 16:– ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రేగోడ్ మండలకేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నాడు మండల స్థాయి సమావేశం ఎంపీడీఓ సీతారవమ్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడం మండల సభల ప్రధాన లక్ష్యం అంటూ తెలిపారు. వివిధ శాఖల అధికారులు జరిగిన అభివృద్ధి పనులగను చదివి వినిపించారు. ఆయా శాఖలో ఏలాంటి పనులు వుంటాయో అవగాహన కల్పించడం మరిచారు. కొండాపూర్ సర్పంచ్ పండరీ మాట్లాడుతూ సర్పంచులంటే దిష్టిబొమ్మల ప్రోటోకాల్ పాటించడం లేదు అంటూ మండల నాయకులతోనే సరిపెట్టుకుంటారా సర్పంచులకు సమాచారం ఇవ్వరా అంటూ అసహనం వ్యక్తం చేశారు. దోసపల్లి సర్పంచ్ అమర్సింహరెడ్డి మాట్లాడుతూ అధికారుల పాలన లేక సర్పంచుల పాలన అంటూ ఎంపీడీఓ పై మండిపడ్డారు. గ్రామాల పరిధిలో ఏ శాఖ అధికారో తెలవడం లేదు ప్రస్తుతానికి గ్రామాల్లో ఏ శాఖ పనిచేస్తుందో తెలియడం లేదు మాకు గౌరవం ఉన్నట్టా లేనట్టా గ్రామాల్లో ప్రజలకు ఏమని సమాధానం చెప్పాలి గ్రామాల్లో ప్రభుత్వ ఉద్యోగులు పనిచేస్తున్నార కనీస సమాచారం ఉ ఒడకూడద వారి వారి విధివిధానాలు ఎంటో తెలియాలి అంటూ మొండిపట్టు పట్టారు. సర్పంచు వేసిన ప్రశ్నలకు సమాధానాలు లేక పోగా సభలో నవ్వులు మొదలయ్యాయి. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించే దిశగా అధికారులు కృషి చేయాలని ప్రజ సమస్యలకు తక్షణ పరిష్కారం మండల సభల ప్రధాన ఉద్దేశం ఉన్నప్పటికీ ప్రణాళికలో నూతనంగా ఏలాంటి పనులు చేయాలని అంశాలు లేకుండానే పాత పనులు చదివి మోగించేసారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పర్వీన్ చోటుమియా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబర్ రావు, ఎస్ ఐ పోచయ్య, డాక్టర్ వికాస్, ఎంఈఓ గురునాథ్, పిఆర్ ఏఈ విజయ్, ఐకెపి ఏపిఎం సాయిలు, ఏఎంసి డైరెక్టర్లు ఫాజిల్, లక్ష్మణ్, భద్రారెడ్డి, సర్పంచులు సంగ్య నాయక్, రవి, ఆనంద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కేతకీ సంగమేశ్వర స్వామిని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్



ఝరాసంగం, ఏప్రిల్ 16 (మనం న్యూస్): సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి వారిని అడిషనల్ కలెక్టర్ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్‌తో పాటు ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంత్ రావు పాటిల్, ఉదయ్ శంకర్ పాటిల్, ఆలయ చైర్మన్ చంద్ర శేఖర్ పాటిల్, సంగ్రామ్ పాటిల్, మారుతీరావ్ పాటిల్ పాల్గొన్నారు. మరియు డిప్యూటీ తహసీల్దార్ రాజు, ఆర్ఐ . రామారావు, మిషన్ భగీరథ ఇంచార్జి, కొల్లూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దప్పుర్ సంగమేష్, సర్పంచ్‌లు చింతలగట్టు శివరాజ్, నవీన్ పాటిల్, బాల్సోత్ సుబాష్, ముల్లన్న పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# హుగ్గేల్లి సిద్దుల గుట్టకు ఆధ్యాత్మిక వైభవం

**ఈనెల 27, 28, 29 తేదీల్లో మహోత్సవాలు**

**వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన అవధూత గిరి మహరాజ్**



జహీరాబాద్ ఏప్రిల్ 16 మనం న్యూస్: జహీరాబాద్ మండలం హుగ్గేల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సిద్దుల గుట్ట సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో స్వామివారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికలు, కరపత్రాలను గురువారం ఝరాసంగం మండలం బర్దిపూర్‌లోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. హుగ్గేల్లి గ్రామానికి ఆధ్యాత్మిక శోభను చేకూర్చేలా స్వామివారి ప్రతిష్ఠాపన కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేస్తున్నామని తెలిపారు. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు, భక్తుల కోసం అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.స్వామివారి ఆశీస్సులు పొందేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో రాజయోగ ఆశ్రమ పీఠాధిపతి రాచయ్య స్వామి, హుగ్గేల్లి గ్రామ సర్పంచి పట్లోల విమల శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌బీ రాములు, ఉత్సవ కమిటీ సభ్యులు ఎంజీ మానయ్య, పుట్టి అశోక్, హైదరాబాద్ కిష్టారెడ్డి, అలాగే వైదిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.